సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు



మైలార్‌దేవ్‌పల్లి: విజయ దశమిని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, పీ. కార్తీక్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ ప్రాంతానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఎస్. వెంకటేష్, సోమ శ్రీనివాస్‌గుప్తాలు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం కార్యకర్తలు, ప్రజలు అందరూ ఆనందంగా ఉండాలని కోరారు. జగదీశ్ రాజు, అసోక్‌కుమార్, సందీప్ గుప్తా, కిషోర్, రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

ప్రకాష్‌గౌడ్‌కు...



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సుష్మారెడ్డి

శంషాబాద్: దసరా పండగ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి పుట్టిన రోజు కూడా ఉండడంతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఎల్లప్పటికి ఆరోగ్యంగా ఉంటు రాజకీయ రంగంలో ఉన్నత స్థితికి చేరాలని కోరారు. మహిళలు అనుకుంటే సాధించనది ఏమి లేదన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు దుస్తులు, నగదు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీలతసురేష్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. 18వ డివిజన్‌లో కార్మికులకు దసరా పండుగ సందర్భంగా బట్టలు, డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు ప్రతి రోజు తమ విధులను సక్రమంగా నిర్వహించడం వల్లనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారన్నారు. తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయడంగా విధులు నిర్వహిస్తుంటారన్నారు. అలాంటి వారికి తగిన గౌరవాన్ని అందిస్తు తమవంతు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులున్నారు.

ప్రకాష్‌గౌడ్‌కు సన్మానం



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బండ్లగూడ: దసరా పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను పలువురు నాయకులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, నాయకులు గోకరి సురేష్గౌడ్, జగదీష్, సుమన్‌గౌడ్, అంతారం నరేష్, ప్రవీణ్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ మృతి

నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్ ప్రాంతానికి చెందిన రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ కార్యవర్గ సభ్యుడు మూల శ్రీనివాస్‌గౌడ్ (52) గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న బీజేపీ నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బుద్వేల్‌లోని ఆయన నివాసానికి చేరుకొని మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం బుద్వేల్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

విద్యుతాఘాతానికి యువకుడి మృతి

మైలార్‌దేవ్‌పల్లి: విద్యుతాఘాతానికి యువకుడు మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన రవికుమార్ (19) వృత్తి రిత్య కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మూడు నెలల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చి సికింద్రాబాద్‌లోని సునిల్ కాంట్రాక్టర్ దగ్గర పని చేస్తున్నాడు. ఈ క్రమంలో శాస్త్రీపురంలో ఓ ఇంటి సామాన్లను షిఫ్ట్ చేయడానికి వెళ్లాడు. రెండో అంతస్తు నుంచి సామాన్లను షిఫ్ట్ చేసే ప్రయత్నంలో పక్కనే ఉన్న విద్యుత్ లైన్‌కు ఇనుప చువ్వ తగలడంతో విద్యుతాఘాతానికి గురయ్యాడు. వెంటనే రవికుమార్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మైలార్‌దేవ్‌పల్లి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం కాటేదాన్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడనే సమాచారంతో బ్లూకోర్ట్ పోలీసులు ఘటన స్థలికి చేరుకొని స్థానికులను విచారించగా ఎలాంటి వివరాలు తెలియరాలేదు. దీంతో పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంబరాన్నంటిన దసరా ఉత్సవాలు

- అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- వేడుకగా రావణదహన కార్యక్రమం

రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా దసరా పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా బంధుమిత్రులతో కలిసి మధ్యాహ్నం పిండి వంటలతోపాటు వివిధ రకాల వంటలతో చేసిన విందులను ఆరగించారు. సాయంత్రం కొత్త బట్టలను వేసుకుని సమీపంలోని జమ్మి చెట్ల వద్ద పూజలు నిర్వహించారు. నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారి ప్రతిమలను ఊరేగింపుగా తీసుకుని వెళ్లి సమీప చెరువులలో నిమజ్జనం చేశారు. దసరా పండగ సూచికగా పలు గ్రామాలలో కాషాయ విజయ పథాకాలను ఎగరవేశారు. అనంతరం రావణ దహనాలను నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు, మున్సిపల్ అధికారులు, చైర్మన్, వైస్ చైర్మన్లు ఏర్పాట్లు చేశారు. -మణికొండ

కోట మైసమ్మ వద్ద ప్రజల దసరా వేడుకలు





మణికొండ క్వార్టర్స్‌లో దుర్గామాత పూజలో భవానీ మాలాధారులు



పుప్పాలగూడలో దసరా ఉత్సవాల్లో మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

మణికొండలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి



నార్సింగిలో అమ్మవారి ఊరేగింపులో కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ తదితరులు





మణికొండ క్వార్టర్స్‌లో రావణ దహన కార్యక్రమంలో కౌన్సిలర్ తదితరులు



బండ్లగూడలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న వక్తలు



పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ శ్రీలతసురేష్‌గౌడ్



హైదర్షాకోట్‌లో దసరా ఉత్సవాల్లో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజలు



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న పలుగు చెరువు మహేశ్



ఖానాపూర్‌లో దుర్గామాత పూజల్లో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, గ్రామస్తులు



కోకాపేటలో రావణ దహన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ్‌బాబు తదితరులు



పాల పిట్టను ఎగురువేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



మధుబన్ కాలనీ శ్రీ వీరాంజనేయ ఆలయంలో రావణ దహనం చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



గంధంగూడ బతుకమ్మకుంటలో రావణ దహన కార్యక్రమంలో ప్రజలు



మణికొండ క్వార్టర్స్ దుర్గామాత పూజల్లో మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు

ప్రజాదర్బార్‌కు విశేష స్పందన: కార్వాన్ ఎమ్మెల్యే



ప్రజాదర్బార్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

గోల్కొండ: ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన టోలిచౌకీ మేరాజ్ కాలనీలోని తన కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్వాన్, లంగర్‌హౌస్, టోలిచౌకీ డివిజన్‌ల నుంచి పలువురు వచ్చి సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరిస్తానన్నారు. వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా వస్తున్నాయన్నారు. సాంకేతిక కారణాలతో కొన్ని సంక్షేమ పథకాల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, టోలిచౌకీ డివిజన్ మజ్లిస్ అధ్యక్షులు హారూన్‌ఫరాన్, అబీన్ చౌస్ తదితరులున్నారు.

ఆరు హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

మహ్మద్ సలావుద్దీన్ లోధీ

చార్మినార్: ప్రజలకిచ్చిన ఆరు హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్‌ఎస్ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. ఆదివారం పురానీ హవేలీలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను తప్పుతోవ పట్టిస్తోందని, మూసీ సందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో పరీవాహక ప్రజలను రోడ్డు పాల్జేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలిచ్చి పక్కన పెట్టిందని ఆరోపించారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ ప్రజలను పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. చేపట్టబోయే సర్వేలో ముస్లిం మైనార్టీల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

మద్యం మత్తులో కారు అద్దాలు ధ్వంసం

ఐదుగురు యువకులపై కేసు నమోదు

రాజేంద్రనగర్: మద్యం మత్తులో స్థానికులను భయభ్రాంతులకు గురి చేసిన ఐదుగురు యువకులపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం... ఎర్రబోడ ప్రాంతానికి చెందిన అభిలాష్ (19)తో పాటు మరో నలుగురు స్నేహితులు మద్యం మత్తులో ఆదివారం తెల్లవారుజామున కాలనీలో పార్కు చేసిన కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఇదేమని స్థానికులు ప్రశ్నించగా వారిపై దాడులకు పాల్పడేందుకు ప్రయత్నించారు. దీంతో స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అభిలాష్‌తో పాటు నలుగురు నిందితులను గుర్తించి వారిపై కేసు నమోదు చేశారు.

వ్యక్తి అదృశ్యం

అత్తాపూర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి కనిపించకుండాపోయిన సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అత్తాపూర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖరీముద్దీన్ ఈ నెల 8వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. భార్య ఫోన్ చేయగా పటాన్ చెరువు ప్రాంతంలో ఉన్నట్లు తెలిపాడు. అనంతరం రాత్రి తిరిగి ఫోన్‌చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొదుపుతో ఆర్థికంగా ఎదగవచ్చు

- వీరాంజనేయ పొదుపు సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక
- అధ్యక్షుడిగా గద్దె యాదగిరి ఏకగ్రీవం



మార్కండేయనగర్ వీరంజనేయ పొదుపు సంఘం నూతన పాలకవర్గం

మైలార్‌దేవ్‌పల్లి: పొదుపు ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడే ఆర్థికంగా ఎదగవచ్చని మార్కండేయనగర్ వీరాంజనేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గద్దె యాదగిరి అన్నారు. శనివారం విజయదశమి పర్వదినం సందర్భంగా దేవాలంయం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పొదుపు సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. దేవాలయం అభివృద్ధి కోసం 2022లో ఏర్పాటు చేసిన ఈ సంఘం గత రెండు సంవత్సరాలుగా 275 మంది సభ్యులతో రూ. 50 లక్షల టర్నవర్‌తో ముందుకు సాగుతుంది. సంఘం పాలకవర్గం నూతన అధ్యక్షుడిగా గద్ద యాదగిరిని ఏకగ్రీవంగా పాలకవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, వాటి నిర్వహణ జరగడానికి పొదుపు సంఘాలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. నిత్య పూజలకు అయ్యే ఖర్చులను పొదుపు సంఘాల ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాలకు ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేవాలయంలో పొదుపులు చేసుకొని దేవాలయ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

వీరాంజనేయ పొదుపు సంఘం నూతన పాలకవర్గం

అధ్యక్షుడిగా గద్దెయాదగిరి, ఉపాధ్యక్షుడిగా గడ్డి సొడయ్య, కోటపవన్ , ప్రధాన కార్యదర్శిగా బాస క్రిష్ణ, సహాయ కార్యదర్శిగా వర్కాల చందు, కోషాధికారిగా గంజి ధనుంజయ్ , పాలకవర్గం సభ్యులుగా బాత్కు విజయ్, గంజి జగదీశ్, ఉడుత సూరి, రావుల నవీన్, గుత్తి మల్లేష్‌లు ఎన్నికయ్యారు.

ఉమ్రాకు బయల్దేరిన యాత్రికులు



ఉమ్రా యాత్రకు బయలుదేరిన యాత్రికులు

శంషాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు చెందిన అరవై మంది యాత్రికులు ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఉమ్రా యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా యాత్రికులకు వారి కుటుంబసభ్యులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని క్షేమంగా రావాలని కోరారు. యాత్రను అల్‌మిజాన్ సంస్థ నిర్వాహకులు ఫయాజ్ అలీ పర్యవేక్షిస్తున్నారు.